**మంచిమాట**
నీకున్నదంతా ఏదో ఒకరోజున ఇచ్చేయాల్సిందే. నీవెంట ఏదీ తీసుకెళ్ళలేవు. అంచేత ఆ ఇచ్చేదేదో ఇప్పుడే ఇవ్వు. ఇచ్చే గొప్ప అవకాశాన్ని నువ్వే వాడుకో. ఇవ్వడంలోని ఆనందాన్ని అనుభవించాల్సింది నువ్వేకానీ నీ వారసులు కాదు.

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY — తెలుగు దిన పత్రిక...

సోమవారం, 09 మార్చి 2026 | మెదక్ | పేజీలు :4 వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 111

# ఉమెన్స్ డే వేళ సీఎం రేవంత్
# ఊహించని కానుక



**హైదరాబాద్ :** మహిళా దినోత్సవం వేళ సీఎం రేవంత్ కీలక ప్రకటన చేసారు. భారీ కానుక ప్రకటించారు. తమ ప్రభుత్వం మహిళల కోసం అనేక నిర్ణ యా లు అమలు చేస్తుందని చెప్పారు. మహి ళా భ్యున్నతి కోసం తాము కట్టుబడి ఉన్నా మన్నారు. ఉక్కు మహిళ సోనియా కారణంగానే తెలంగాణ కల సాకారం అయిందని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వంలో మహిళలే కీలక శాఖలకు మం త్రులుగా... శాఖాధిపతులుగా వ్యవహరిసు _న్నారని వివరించారు. మూసీ ప్రాజెక్టు లక్ష్యాలను రేవంత్ వివరించారు.ముఖ్యమంత్రి రేవంత్ మ హిళా దినోత్సవం వేళ కీలక ప్రకటన చేసారు. మహిళలకు ఉపయోగపడే లా త్వరలో పలు పథకాలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థినులకు ఉచితంగా స్కూటీలు అందించే పథకం పైన స్పష్టత ఇచ్చారు. ఎలక్ట్రిక్ బస్సు లపైనా కీలక అంశాలను ప్రస్తావించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళల్ని ప్రభుత్వం సత్కరించింది. ఇదే సమయంలో విద్యార్థినులకు త్వరలో ఉచితంగా ప్రభుత్వ తరపున ఎలక్ట్రిక్ స్కూటీలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. కాగా, మూసీ అంశం పైన కీలక వ్యాఖ్యలు చేసారు. మూసీ ప్రక్షాళనకు ప్రతిపక్షాలు అను కూల మా..కాదా అని ప్రశ్నించారు. నదుల బఫర్ జోన్లలో కట్టడాలకు అనుమతు లు లేవని చెప్పారు. బఫర్ జోన్‌లో నిర్మాణాలు చేపడితే తొలగించాలన్నారు. బఫర్ జోన్ పరిధిలోని ఇళ్లకు విలువ ఉండదని స్పష్టం చేసారు.

## ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో
## మహిళా సంక్షేమానికి పెద్ద పీట
## : సీతక్క



**హైదరాబాద్, మార్చి 08:** నేర్పు.. ఓర్పు.. విజయం.. మహిళల సొంతమని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలగా పని చేస్తూ మహిళలు విజయాలు సాధిస్తున్నారన్నారు. ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని కుమురం భీం ఆదివాసి భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సీతక్క ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా తెలంగాణ డయా గ్నస్టిక్స్ ద్వారా స్వయం సహాయక సంఘం సభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలను ఈ సందర్భంగా వారు ప్రారంభించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సెర్ఫ్ కుటుం బసభ్యులకు 30 రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని ప్రారం భించుకున్నామన్నారు. ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతోపాటు వైద్య ఆరోగ్యశాఖకు ఆమె ధన్యవాదాలు చెప్పారు.మహిళలకంటూ ఒకరోజు ఉండాలని ఐక్యరాజ్యసమితి 1975లో గుర్తించిందని గుర్తు చేశారు. ఇంతకు ముందు ఒక సోషలిస్టు జర్మనీ నాయకురాలు క్లారా జెట్కిన్ మహిళల సమస్యల మీద పోరాటాలు చేశారని వివరించారు.

## మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవం..
## సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కేటీఆర్






**మేడ్చల్ :** మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి 50వ వివాహ వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీని ఘనంగా నిర్వహించారు. స్వర్ణోత్సవంలో భాగంగా మేడ్చల్‌లో సీఎంఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంస్థలను రాజకీయ కమీషన్లకు
## అడ్డగా మారిస్తే చూస్తూ ఊరుకోం
## : హరీశ్‌రావు

**హైదరాబాద్ :** సింగరేణి ఓవర్ బర్డెన్ టెండర్లలో రేవంత్ రెడ్డి సర్కార్ సాగిస్తున్న దోపిడీ ఆధారాలతో సహా బట్టబయలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు తెలిపారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ ముసుగులో కాంట్రాక్టర్ల రింగ్ ఏర్పాటు చేసి, తెలం గాణ ప్రజల ఆస్తిని ఎలా లూటీ చేస్తుందో బీఆర్ఎస్ బయటపెట్టిందని అన్నారు. బీఆర్ఎస్ అడుగడుగునా నిలదీ యడంతోనే టెండర్ ఫైనాన్షియల్ బిడ్ల అసలు బాగోతం బయటపడిందని అన్నారు.టెక్నికల్ బిడ్ అయిన తర్వాత కూడా ఫైనాన్షియల్ బిడ్ ను దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏడుసార్లు ఎందుకు వాయిదా వేశారని నిలదీసి సింగరేణి కార్మిక లోకాన్ని బీఆర్ఎస్ పార్టీ చైతన్యపరిచిందని హరీశ్‌రావు తెలిపారు. ఆ నిరంతర ఒత్తిడికి తలొగ్గి, ఎట్టకేలకు సిండికేట్ ప్రమేయం లేకుండా



పారదర్శకంగా బిడ్లు తెరిచేసరికి.. ఈ టెండర్ ఏకంగా మైనస్ 12 శాతం క్లోజ్ అయిందని పేర్కొన్నారు. కొత్త నిబంధనలు తెచ్చాక సింగరేణిలో నమోదైన తొలి నెగెటివ్ బిడ్ ఇదే అని చెప్పారు. ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి సిండికేట్ ను బద్దలు కొడితే అసలైన పోటీ ఎలా ఉంటుందో, ధరలు ఎలా దిగి వస్తాయో ఈ ఒక్క టెండర్ నిరూపించిందని అన్నారు. గతంలో సింగరేణిలో ఓబీ టెండర్లు పారదర్శకంగా ఆన్ లైన్‌లో జరిగేవని గుర్తుచేశారు. అప్పట్లో తక్కువకే పనులు పూర్త య్య, సంస్థకు వందలాది కోట్లు ఆదా అయ్యేవని తెలిపారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బావమరిది సృజన్ రెడ్డి కనుసన్నల్లో ఈ దోపిడీకి స్కెచ్ గీశారని విమర్శించారు.ఆన్‌లైన్ టెండర్ల పారదర్శకతను దెబ్బతీయడానికే కావాలని 'సైట్ విజిట్ సర్టిఫికెట్' నిబంధన తెచ్చారని హరీశ్‌రావు తెలిపారు. టెండర్ వేయకముందే అధికారుల దగ్గర ఈ సర్టిఫికెట్ తీసుకోవాలనే నిబంధన పెట్టడం వెనుక ఉన్న కుట్ర ఏంటంటే.. ఎవరెవరు టెండర్ వేస్తున్నారో అధికార పార్టీ నేతలకు ముందుగానే తెలిసిపోతుందని తెలిపారు.


## కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులు పూర్తిగా వినియోగిస్తాం
## : మంత్రి ఉత్తమ్

**మహబూబ్‌నగర్, మార్చి 08:** దక్షిణ తెలంగాణ రైతులకు సమృద్ధిగా సాగు, తాగు నీరు అందిస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల వేగవంతానికి భారీగా నిధులు కేటాయింపులు చేస్తామని ప్రకటించారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటిపా రుదల ప్రాజెక్టులపై ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న 30 నెలల్లో పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రకటించారు.2027 మార్చి నాటికి కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. కల్వకుర్తి రూ. 909 కోట్లు, నెట్టెంపాడు రూ. 252 కోట్లు కేటాయింపులు



చేసినట్లు చెప్పారు. భీమా రూ. 200 కోట్లు, కోయిల్ సాగర్ రూ.185 కోట్లు విడుదల చేస్తామన్నారు. భూసేకరణ, పునరావాసానికి జూన్ 2 నాటికి రూ. 5000 కోట్లు విడుదల చేస్తామని చెప్పారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 55, 000 కోట్లు అని తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్‌తో మొత్తం వ్యయం రూ.80,000 కోట్లకు చేరే అవకాశం ఉందన్నారు. జూరాల ప్రాజెక్టులో వెంటనే డీసిల్టింగ్ పనులు ప్రారంభించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులు పూర్తిగా వినియోగిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## ఐఎండీ హెచ్చరిక: 40డిగ్రీలు దాటి
## నిప్పుల కుంపటిలా ఎండలు



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మార్చి ప్రారంభం నుండే భానుడు భగభగ మంటున్నాడు. అప్పుడే కొన్ని జిల్లాలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణం కంటే రెండు మూడు డిగ్రీల అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్న కారణంగా ప్రజలు తీవ్ర ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఉద యం ఎనిమిది గంటల నుండే వేడి మొదలవుతుంది. 10 గంటల తర్వాత బయటకు వెళ్లాలంటే ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి కనిపిస్తుంది.ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటే అవకాశంభారత వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం నేడు హైదరాబాద్ తో పాటు చాలా జిల్లాలలో ఎండ తీవ్రత చాలా అధికంగా ఉంటుందని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాలలో 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు దాటే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ సమయంలో బయటకు రావద్దని సూచిస్తున్నారు.ఈ జిల్లాల ప్రజలకు అలెర్ట్‌ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్నగర్ జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. నేడు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటే అవకాశం ఉందని మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల మధ్య వేడి, ఉక్కపోత చెబుతున్నారు.

## రైతు సంక్షేమం కోసం
## కేంద్రం కట్టుబడి ఉంది
## : బండి సంజయ్



**మెదక్, మార్చి 8 :** రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈరోజు(ఆదివారం)మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతుల వసతి గృహాన్ని బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రూ.1.50000 కోట్లు కేటాయించారని ప్రస్తా_వించారు. ఆరోగ్యవంతమైన సమాజం తయారు కావాలంటే సేంద్రీయ వ్యవసాయం కొన సాగించాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయంతోనే ఆరోగ్య దేశం సాకారమవుతుందని తెలి పారు. దేశంలో 60 కోట్ల మంది రైతులు ఉండగా.. రాష్ట్రంలో 60 లక్షల మంది ఉన్నారని ప్రస్తా వించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## పెన్షన్ పెంపు, వారికి ట్రిపుల్ బెడ్ రూమ్ ఇళ్లు
## : సీఎం సంచలన ప్రకటన

**అమరావతి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమరావతిలో జరిగిన వేడుకల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక ప్రకటనలు చేశారు. సమాజంలో మారుతున్న కుటుంబ వ్యవస్థలు, జనాభా తగ్గుదల వంటి సవాళ్లను ఎదుర్కో వడానికి 'పాపులేషన్ మేనేజ్‌మెంట్' అనే సరికొత్త విధానాన్ని తెరపైకి తెచ్చారు. ముఖ్యంగా ఉమ్మడి కుటుంబాలను కాపాడు కోవడమే లక్ష్యంగా భారీ ప్రోత్సాహకాల గురించి వివరించారు.భారతదేశంలో ఉమ్మడి కుటుంబాలే అతిపెద్ద సంపద అని పేర్కొన్న చంద్రబాబు, కేవలం రేషన్, పెన్షన్ కోసం కుటుంబాలు విడిపోకూడదని పిలుపునిచ్చారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రులు ఒంటరిగా మిగిలిపోతున్న పరిస్థితి మారాలని ఆకాం క్షించారు. ఈ క్రమంలోనే పెద్ద కుటుంబాలను ప్రోత్సహి ంచేందుకు ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోబోతున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి కుటుంబాలకు అదనపు పెన్షన్, నివసించేందుకు వీలుగా



'ట్రిపుల్ బెడ్ రూమ్' ఇళ్లు, అలాగే నెలకు 60 కేజీల వరకు రేషన్ అందించే అంశాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తోందని ప్రకటించారు.రాష్ట్రంలో 58 శాతం మంది దంపతులు ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారని, ఇది భవిష్యత్తులో జనాభా సమతుల్యతను దెబ్బతీస్తుందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే జనాభా నియంత్రణకు బదులు జనాభా నిర్వహణ వైపు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మహిళలకే కాకుండా, ఇద్దరు పిల్లలున్న పురుషులకు కూడా రెండు నెలల పాటు 'మెటర్నిటీ సెలవులు' (పితృత్వ సెలవులు) కల్పించనున్నట్లు కీలక ప్రకటన చేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూనే సంప్రదాయ కుటుంబ విలువలను కాపాడుకోవాలని మహిళలకు సూచించారు.మహిళా పారిశ్రా మిక వేత్తలే లక్ష్యం..సుపరిపాలన ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమానికి మళ్లిస్తామని చెబుతూనే, మహిళా అభివృద్ధి కోసం ప్రత్యేక బ్లూప్రింట్ సిద్ధం చేసినట్లు చంద్రబాబు వివరించారు. వచ్చే ఏడాది నాటికితమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

# శ్రీవాణి నగర్ రోడ్ నెం. 26లో బెల్ట్ షాపుల దందా: నిద్రపోతున్న ఎక్సైజ్ శాఖ!





**అమీన్‌పూర్, మార్చి 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జిహెచ్‌ఎంసి పరిధిలోని శ్రీవాణి నగర్ కాలనీ, రోడ్ నెంబర్ 26 ఇప్పుడు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. కాలనీ నడిబొడ్డున విచ్చలవిడిగా వెలసిన బెల్ట్ షాపులతో స్థానిక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. తెల్లవారుజామున 4 గంటలకే మొదలయ్యే ఈ మద్యం విక్రయాలు, అర్ధరాత్రి 1 గంట వరకు నిరాటంకంగా కొనసాగుతుండటంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


**మందుబాబుల అరాచకం.. మహిళల భయం**
నివాస ప్రాంతాల మధ్య ఈ బెల్ట్ షాపులు ఉండటంతో నిరంతరం మందుబాబుల తాకిడి పెరిగిపోయింది. రోడ్లపైనే మద్యం సేవిస్తూ, అసభ్య పదజాలంతో మాట్లాడుతుండటంతో మహిళలు, చిన్నారులు బయట అడుగు పెట్టాలంటేనే భయపడుతున్నారు. ఉదయం పూట వాకింగ్‌కు వెళ్లే వారు, స్కూలుకు వెళ్లే పిల్లలు కూడా ఈ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. రోడ్ నెంబర్ 26లో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోంది?**
ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గంటల తరబడి మద్యం విక్రయాలు సాగుతున్నా పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. ఎక్సైజ్ శాఖతో పాటు స్థానిక పోలీసులు కూడా ఈ సమస్యపై దృష్టి సారించి వెంటనే బెల్ట్ షాపులను సీజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

**వెంటనే సీజ్ చేయాల్సిందే!**
"మా కాలనీలో ప్రశాంతత కరువైంది. రోడ్ నెంబర్ 26 లో ఉన్న ఈ బెల్ట్ షాపును తక్షణమే ఇక్కడి నుంచి తొలగించి మాకు విముక్తి కలిగించాలి. అధికారులు స్పందించకుంటే కాలనీవాసులంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని శ్రీవాణి నగర్ కాలనీ నివాసితులు హెచ్చరించారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఈ అక్రమ మద్యం దందాను అరికట్టాలని వారు కోరుతున్నారు.

## కాలనీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- అమీన్‌పూర్‌లో ముమ్మరంగా పర్యటించిన జి.ఎం.ఆర్








**అమీన్‌పూర్, మార్చి 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన అమీన్‌పూర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి పనులను సమీక్షించారు.

**శంకర్ గ్రీన్‌హోమ్స్‌లో సమస్యల ఆరా**
పర్యటనలో భాగంగా తొలుత శంకర్ గ్రీన్ హోమ్స్ కాలనీవాసులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. కాలనీలోని సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, గతంలో ఇచ్చిన హామీ మేరకు సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేశామని గుర్తు చేశారు. మిగిలి ఉన్న విద్యుత్ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యను కొలిక్కి తెస్తామని హామీ ఇచ్చారు. "అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములైనప్పుడే ప్రగతి సాధ్యమవుతుంది" అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏడి సంజయ్, ఇంజనీరింగ్ విభాగం డి.ఇ వెంకటరమణ, మాజీ కౌన్సిలర్లు చంద్రకళ గోపాల్, కృష్ణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, దాసు, కాలనీ ప్రెసిడెంట్ మల్లేష్, ముదిరాజ్ సంఘం కొల్లూరు యాదగిరి, దశరథ్,నరసింహా, మన్నె రవీందర్, ప్రతినిధులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం సాగుతున్న యాగాలు అభినందనీయం: ఎమ్మెల్యే

- బీరంగూడలో వైభవంగా 'శ్రీ వారాహి సహిత శత చండీ యాగం'







**అమీన్ పూర్ మార్చి 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, లోక కళ్యాణం జరగాలనే సంకల్పంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీరంగూడ డివిజన్ పరిధిలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో, శ్రీ మహాలక్ష్మి చండీకేశ్వరి పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వారాహి సహిత శత చండీ యాగంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, యాగ క్రతువును తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "సమాజ హితం కోరి, భక్తిభావంతో ఇలాంటి మహా యాగాలను నిర్వహించడం అభినందనీయం. ఆధ్యాత్మిక చింతన వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఈ యాగ ఫలం నియోజకవర్గ ప్రజలందరికీ దక్కాలని, అందరిపై ఆ తల్లి దీవెనలు ఉండాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టిన నిర్వాహకులు రాజు, రమ్య రాజు దంపతులను ఎమ్మెల్యే గారు ప్రత్యేకంగా అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని ధార్మిక కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కృష్ణ , కొల్లూరు మల్లేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గోపాల్, చంద్రశేఖర్, దాసు యాదవ్,యాగం నిర్వాహక బృందం సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## భారతీనగర్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళా శక్తికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు










**రామచంద్రపురం మార్చి 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం మండల్ పరిధిలోని భారతీనగర్ పరిధిలోని ఎం.ఐ.జి. సంఘం మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం మిన్నంటాయి. మాజీ పురపాలక సంఘ సభ్యురాలు శ్రీమతి పావని రవీందర్ ఆధ్వర్యంలో 'స్త్రీ శక్తి మహిళా చైతన్య సంఘం' ద్వారా ఈ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఐ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, వారి సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా, అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ హాజరయ్యారు. విజేతలకు బహుమతుల ప్రదానంముందుగా ముఖ్య అతిథులు మహిళా లోకానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి రంగంలోనూ మహిళలు శక్తి సామర్థ్యాలను చాటుకుంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మహిళల కోసం నిర్వహించిన వివిధ క్రీడలు, ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలను నాయకులు అభినందించారు. గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలు మరియు బహుమతులను అందజేసి వారిని ప్రోత్సహించారుఆకట్టుకున్న మహిళా చైతన్యంఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. స్త్రీ శక్తిని చాటేలా నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ఎంతో ఆకట్టుకుంది.

## తిరుమల వేంకటేశ్వరుని సన్నిధిలో నందారం నరసింహ గౌడ్ దంపతులు

- వివాహ వార్షికోత్సవం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు



**అమీన్‌పూర్, మార్చి 08:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దంపతులు ఆదివారం కలియుగ వైకుంఠ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల చేరుకున్న ఈ దంపతులు, ఉదయం శ్రీవారిని దర్శిం చుకుని మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. తిరుమల దర్శనం అనంతరం



వారు శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి పరమశివుని ఆశీస్సులు పొందారు.
అందరి చల్లని దీవెనలతోనే ఈ ప్రగతి: నందారం నరసింహ గౌడ్
ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. "గోవిందుని దర్శనం ఎంతో మానసిక ప్రశాంతతను ఇచ్చింది. మా వివాహ వార్షికోత్సవం రోజున ఆ స్వామివారి పాద చెంత గడపడం మా అదృష్టంగా భావిస్తున్నాం. అమీన్‌పూర్ ప్రజలు, ఆత్మీయులు, మిత్రులు నాపై చూపిస్తున్న ప్రేమాభిమానాలే నాకు కొండంత బలం. ఈ శుభ సందర్భాన మాకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అని పేర్కొన్నారు.

## కబ్జాలకు గురైన చెరువులను హైడ్రా కాపాడి పునరుద్ధరిస్తోంది: సీఎం



**హైదరాబాద్** పాతబస్తీని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. హైడ్రా పునరుద్ధరించిన బుమ్‌రుఖ్‌ఉద్దౌలా చెరువును హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీతో కలిసి ప్రారంభించారు. కొన్నేళ్లుగా హైదరాబాద్‌లో చెరువులు కనుమరుగు అయ్యాయని బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు కూడా చెరువులు లేకుండా చేశారని సీఎం అన్నారు. కబ్జాలకు గురైన చెరువులను హైడ్రా కాపాడి పునరుద్ధిస్తోందన్న సీఎం పునరుద్ధరించిన చెరువుల వద్ద చిన్న చిన్న స్టాళ్లు ఏర్పాటు చేయాలన్నారు. పాతబస్తీలో అన్నిరోజులు నైట్ ఎకానమీ పెరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సీఎం సూచించారు.
అత్యంత సుందరంగా తీర్చిదిద్ది : హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా నది పరివాహక ప్రాంతాన్ని నైట్ ఎకానమీ కొనసాగే విధంగా అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ శివరాంపల్లిలో పునరుద్ధరించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్?తో పాటు ప్రజా ప్రతినిధులు, ఉన్నధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అద్భుతమైన సంస్కృతిని అందించడానికి బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును పూర్తిస్థాయిలో పునరుద్ధరించామని చెప్పారు. హైదరాబాద్‌లో చెరువులను పునరుద్ధరించిన ప్రాంతాల్లో నైట్ ఎకానమీ కొనసాగే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్వ వైభవం తీసుకురావాలని : 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా హైదరాబాద్‌లో అనేక కార్యక్రమాలు చేపట్టామని సీఎం అన్నారు. ఒకప్పుడు హైదరాబాద్ బండరాళ్లు, చెరువులతో ప్రపంచంలోనే సుందరమైన నగరంగా ఉండేదని పేర్కొన్నారు. దీన్ని రక్షించుకోవలసిన బాధ్యత కూడా అందరిపైన ఉంజెక్టులో భాగంగా నది పరివాహక ప్రాంతాన్ని నైట్ ఎకానమీ కొనసాగే విధంగా అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతంలోని యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ శివరాంపల్లిలో పునరుద్ధరించి అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, అనిల్ కుమార్ యాదవ్?దని తెలిపారు. ఈ మహానగరానికి పూర్వ వైభవం తీసుకురావాలన్న సంకల్పంతో ఆక్రమణలకు గురైన చెరువులు, నాలాలను తొలగించే కార్యక్రమం చేపట్టామని వెల్లడించారు. వీలైనంత త్వరలో మెట్రో విస్తరణ : 'ఇది ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ' అని సీఎం పేర్కొన్నారు. ఈ సిటీని అభివృద్ధి చేయడానికి అనేక ప్రాజెక్టులు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. రెండు రోజుల కిందట కొత్వాల్?గూడ ఎకో పార్క్?ను ప్రారంభించుకున్నామని గుర్తుచేశారు. సాధ్యమైన తొందరగా మెట్రో విస్తరణ పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మిరాలం ట్యాంక్ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. పక్కనే హైకోర్టు నూతన భవన నిర్మాణం సాగుతోందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తున్నామని చెప్పారు. సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని : హైదరాబాద్ అత్యంత పురాతన, ప్రాముఖ్యత కలిగిన నగరమని సీఎం తెలిపారు. నేడు ఆ ప్రాభవం కోల్పోయే ప్రమాదం ఉందని చెప్పారు. దీన్ని ఒక సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని వెల్లడించారు. బతుకమ్మ కుంటను అభివృద్ధి చేశామని గుర్తుచేశారు. ఏడాది కిందట బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు ఎలా ఉంది ఇప్పుడేలా ఉందన్నారు. ఈ ఒరిజినల్ సిటీని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను చూసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవమని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. "స్థానిక పౌరులకు మంచి వాతావరణం కల్పించాం. ఇక్కడ ఆడబిడ్డలు స్వేచ్ఛగా ఉదయం, సాయంత్రం సమయాల్లో వాకింగ్ చేసుకోవడానికి ఇక్కడ లేక్ పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. అలాగే, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఈ లేక్స్ వద్ద స్టాల్స్ పెట్టి స్థానికులు పాలు, పండ్లు, కూరగాయలు పరిశుభ్రమైన వాతావరణంలో అమ్ముకోవడానికి వీలు కల్పిస్తాం." – సీఎం రేవంత్?రెడ్డి

## వైభవంగా కనకదుర్గమ్మ మహా కుంభాభిషేకం



**విజయవాడ, మార్చి 8 :** విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ అమ్మవారి మహా కుంభాభిషేక కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వ్యాఖ్యా నించారు. ఇంద్రకీలాద్రిపై పవిత్రమైన కార్యక్రమంలో తాను పాల్గొనటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ నెల 6వ తేదీన ప్రారంభమైన ఈ మహా కుంభాభిషేకం ముగిసిందని తెలిపారు. ఈ నెల 6,7 తేదీల్లో అన్ని పూజలు నిర్వహించారని వివరించారు. నేడు పవిత్ర జలాలతో విమాన గోపురానికి అభిషేకం చేశారని ప్రస్తావించారు. కంచి పీఠాధిపతులు శంకర్ విజయేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని తెలిపారు. సనాతన ధర్మ ప్రకారం అన్ని పూజాకార్యక్రమాలు జరిగాయని వెల్లడించారు. మంత్రాలయంలో ప్రత్యేకంగా రెండు గంటలపాటు మూల విరాట్‌కి పూజలు నిర్వహించారని తెలిపారు.ఆ ఫొటోలు డిలీట్ చేయండి..భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు. నేడు కేవలం అమ్మవారి ముఖ దర్శనం మాత్రమే భక్తులకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. అమ్మవారి మహా కుంభాభిషేక కార్యక్రమానికి మొదటి రోజు నుంచి భక్తులు అధికంగా వస్తున్నారని తెలిపారు. పూజలు జరిగే సమయంలో అమ్మవారిని కొంతమంది సెల్ ఫోన్‌లో వీడియోలు తీశారని.. అది తప్పని.. మీ ఫోన్ నుంచి వేరే వారికి పంపించవద్దని.. ఈ ఫొటోలు ఉంటే వెంటనే డిలీట్ చేయాలని సూచించారు. కుంభాభిషేకం చేసే అదృష్టం అమ్మవారు తనకు కల్పించారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## భగవద్గీతలో మాట తప్పని మడమ తిప్పని అని మాటలేంటి: స్వామి శ్రీనివాసానంద సరస్వతి

**విశాఖపట్నం, మార్చి 08:** వైసీపీ చేసిన కల్తీ భగవద్గీతపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసానంద సరస్వతి వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కి ఫిర్యాదు చేస్తామన్నారు. ఆదివారం విశాఖపట్నంలో స్వామి శ్రీనివాసానంద సరస్వతి విలేకర్లతో మాట్లడుతూ.. వైసీపీ హయాంలో ముద్రించిన భగవద్గీత అంతా ఒక పెద్ద కుంభకోణమని అభివర్ణించారు. భగవద్గీతను.. జగన్ గీతగా మార్చేశారని మండిపడ్డారు. జగన్ హయాంలో ముద్రించిన భగవద్గీతలో ఒక్క శ్లోకం కూడా లేదని. భగవద్గీతను అపవిత్రం చేశారని విమర్శించారు. భగవద్గీతలో మాట తప్పని మడమ తిప్పని అంటూ వ్యాఖ్యలేమిటి?.. ఇది రాజకీయ వ్యాఖ్యలు కావా? అంటూ ఆయన ప్రశ్నించారు.జగన్ తరచూ మాట తప్పను మడం తిప్పను అనే మాట మాట్లాడేవారని ఈ సందర్భంగా శ్రీనివాసా సరస్వతి గుర్తు చేశారు. టీటీడీ జగన్ తాతగారి వ్యవస్థా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. భగవద్గీతను అపహాస్యం చేసిన వారిని ఏపీ నుంచి బహిష్కరించాలని ప్రజలకు సూచించారు. వైఎస్ జగన్మో



హన్ రెడ్డి, వై.వీ. సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. గజిని, ఘోరీ లాంటివారు హిందూ దేవాలయాల మీద దాడి చేశారని.. అంతే కాని హిందూ గ్రంధాలయాలు మీద వారు దాడి చేయలేదని గుర్తు చేశారు. కానీ ఆ పని చేశారంటూ వైఎస్ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. భగవద్గీతను వక్రీకరించినట్లు ఇతర మతాలలో చేస్తే వారు తాట తీస్తారని హెచ్చరించారు.టీటీడీ వారు హిందూ గ్రంధాలను ముద్రించారంటే.. అవి ఎంతో విశిష్ట ప్రాధాన్యతతోపాటు వాటిపై విశ్వాసం ఉంటుందని పేర్కొన్నారు. ఏ భాషలో ముద్రించినా కూడా భక్తులు వాటిని అక్కున చేర్చుకుంటారని వివరించారు. గతంలో టీటీడీ.. ఎంతో జాగ్రత్తలు తీసుకుని వీటిని ముద్రించేదని తెలిపారు. కానీ ఈ వైసీపీ హయంలో అవగాహన లేని వ్యక్తులను టీటీడీ చైర్మన్లుగా నియమించారని విమర్శించారు. వైసీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ చేశారు.. ఆఖరికి భగవద్గీతను కూడా కల్తీ చేశారని.. అఖరికి స్వామి వారి అన్న ప్రసాదం కూడా కల్తీ చేశారన్నారు.ఇది కచ్చితంగా హిందుత్వం మీద దాడేనని ఆయన అభివర్ణించారు. దర్శనాలను కల్తీ చేశారు.. ఆఖరికి ఉద్యోగులు కూడా కల్తీనే అంటూ.. టీటీడీలో అన్యమతస్తులకు ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. హిందుత్వం మీద విశ్వాసం లేని వారిని టీటీడీ చైర్మన్లుగా నియమించారన్నారు. వైఎస్ జగన్ తప్పు.. గతంలో సీఎం కుటుంబ సభ్యులను టీటీడీ చైర్మన్లుగా ఎవరు నియమించలేదని స్వామి శ్రీనివాసానంద సరస్వతి తెలిపారు.

## మహిళా మంత్రులు సమర్థవంతంగా పనిచేస్తున్నారు.. సీఎం ప్రశంసలు

**అమరావతి, మార్చి 8:** కష్టానికి, ప్రేమకు, సహనానికి స్త్రీలు ప్రతిరూపమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. స్త్రీలను పూజించే చోట సంతోషానికి, సంపదకు లోటు ఉండదని పేర్కొన్నారు. స్త్రీలను ఉన్నతస్థాయికి చేర్చేందుకు అన్నిమార్గాలు అన్వేషిస్తున్నామని తెలిపారు. ఏపీలో ముగ్గురు మహిళా మంత్రులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. రాజధాని అమరావతిలో రాష్ట్రస్థాయి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీఎం చంద్రబాబు, మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి కందుల దుర్గేశ్ హాజరయ్యారు. చంద్రబాబు సమక్షంలో 36 ఎంవోయూలపై సంతకాలు చేశారు. డ్వాక్రా ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ కల్పనకు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించిన స్వయంబ్రాండ్ పేరు, లోగో ఆవిష్కరించారు. అనంతరం సీఎం చంద్రబాబు ప్రసంగించారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.శక్తివంతమైన మహిళలు.సాధారణ మహిళ శక్తివంతమైన మహిళలుగా తయారవుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మహిళల విజయగాథలు చూస్తే తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇంటిని సమర్థంగా నిర్వహించడంలో మహిళలు చాలా బాగా పని చేస్తారని కొనియాడారు. ఇంటిలో నిజమైన ఆర్థిక మంత్రులు మహిళలేనని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ దేశానికే ఆర్థిక మంత్రిగా ఉంటూ సమర్థంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్తున్నారని కొనియాడారు. త్వరలో ఏపీ హైకోర్టుకు కూడా మహిళ ప్రధాన న్యాయమూర్తి వస్తున్నారని చెప్పుకొచ్చారు. తాను ఎప్పుడూ మహిళా పక్షపాతినేనని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తాను, పవన్ కల్యాణ్ అంతా మహిళా అభ్యున్నతికే పనిచేస్తున్నామని తెలిపారు.జగన్ హయాంలో విధ్వంసం.జగన్ హయాంలోని ఐదేళ్లలో ఏపీ విధ్వంసమైందని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. ఏపీ పున: నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు ఇచ్చిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. మహిళా విశ్వవిద్యాలయం తీసుకురావడం, స్థానిక సంస్థల్లో 8 శాతం మహిళలకు రిజర్వేషన్లను ఎన్టీఆర్ తీసుకొచ్చారని ప్రస్తావించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు వస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే అయి చట్టసభల్లో సమర్థవతంగా పనిచేసేందుకు మహిళలకు మంచి అవకాశాలు వస్తున్నాయని వివరించారు. మగవారి కంటే ఎక్కువగా ఆదాయాన్ని మహిళలే సంపాదిస్తున్నారని తెలిపారు. 1997లో ఆడపిల్లల సంరక్షణ పథకాన్ని ప్రారంభించి.. ఆడబిడ్డల పేరిట రూ.5 వేలు డిపాజిట్ చేశామని గుర్తుచేశారు. 8,9,10 తరగతులు చదివే ఆడపిల్లలకు సైకిళ్లు పంపిణీ చేసి ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. మహిళల అభ్యున్నతి కోసం డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు పునాది వేసింది తానేనని తెలిపారు. కుటుంబంలో మహిళలకు నాయకత్వం ఇచ్చేలా అనేక చర్యలు తీసుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## ఎన్టీఆర్ పురస్కారానికి చిరంజీవి ఎంపిక.. పల్లా శ్రీనివాసరావు అభినందనలు





**అమరావతి, మార్చి 8 :** గద్దర్ అవార్డులపై తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మహానాయకుడు నందమూరి తారక రామారావు పేరిట తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎన్టీఆర్ జాతీయ పురస్కారానికి ప్రముఖ సినీ నటుడు చిరంజీవి ఎంపిక కావడం ఆనందదాయకమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా చిరంజీవికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలుగు సినిమా రంగానికి చిరంజీవి చేసిన సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఎన్నో దశాబ్దాలుగా తన నటనతో, సేవా కార్యక్రమాలతో ప్రేక్షకుల అభిమానాన్ని పొందిన చిరంజీవి ఈ పురస్కారానికి ఎంపిక కావడం గర్వకారణమని పల్లా శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు. అదేవిధంగా వివిధ సినీ పురస్కారాలకు ఎంపికైన ప్రముఖులకు కూడా అభినందనలు తెలిపారు. భారతీయ సినిమా రంగానికి విశేష సేవలు అందించిన నటుడు కమల్ హాసన్, ప్రముఖ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, ప్రజా సమస్యలపై సినిమాలు రూపొందించిన దర్శకుడు, నటుడు ఆర్. నారాయణమూర్తి, నిర్మాత రమేశ్ ప్రసాద్, ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, సీనియర్ నటి జయసుధలకు కూడా పల్లా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.భారతీయ చిత్ర పరిశ్రమ అభివృద్ధికి వీరు అందించిన సేవలు చిరస్మరణీయమైనవని పేర్కొన్నారు. తెలుగు సినీ రంగం మాత్రమే కాకుండా మొత్తం భారతీయ సినిమా అభివృద్ధిలో ఈ మహనీయుల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పురస్కారాలు మరింత మంది ప్రతిభావంతులైన కళాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని పల్లా శ్రీనివాసరావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏపీలో పలుచోట్ల రెస్టారెంట్లపై ఐటీ దాడులు




**అమరావతి, మార్చి 08:** రాష్ట్రం వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో రెస్టారెంట్లపై ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. రాజమండ్రి, నెల్లూరు, విశాఖపట్నం ప్రాంతాల్లోని పలు రెస్టారెంట్లపై ఐటీ సోదాలు జరిగాయి. ట్యాక్స్ కట్టకుండా బిల్లులు ఎగ్గొడుతున్నారని ఈ రెస్టారెంట్లు, హోటళ్ల యాజమాన్యములపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఆకస్మిక ఐటీ దాడులు జరిగాయి. ఈ క్రమంలో కంప్యూటర్ డేటాను ఐటీ అధికారులు పరిశీలించారు.ప్రధానంగా ఆన్‌లైన్ పేమెంట్స్, డిజిటల్ డేటాను పరిశీలించారు. ఇటీవల రూ.70వేల కోట్ల అమ్మకాల డిజిటల్ రికార్డులను పలు హోటళ్ల, రెస్టారెంట్ల యజమానులు తొలగించారని సమాచారం. ఈ క్రమంలో కీలక ఆధారాలని ఆదాయపన్ను శాఖ అధికారులు సేకరించారు. ఇటీవల నెల్లూరులోని శ్రీ వెంగమాంబ పంజాబీ ఫ్యామిలీ దాబాపై ఐటీ అధికారులు దాడులు నిర్వహించారు. కీలక ఆధారాలు సేకరించి, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు.

## మహిళలను నగ్నంగా ఊరేగిస్తే చోద్యం చూసిన చరిత్ర బీజేపీది.. షర్మిల ఫైర్

**అమరావతి, మార్చి 8:** దేశంలో మహిళలకు భద్రత లేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. గంటకు 50 మంది మహిళల మీద దాడులు జరుగుతుంటే ఎక్కడుంది నారిశక్తి వందన్ అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ నారీ చట్టాలన్నీ పేరుకే ఉన్నాయని.. వికసిత్ భారత్ వట్టిమాటేనని అన్నారు.మహిళలను నగ్నంగా ఊరేగిస్తే చోద్యం చూసిన చరిత్ర బీజేపీది అని షర్మిల మండిపడ్డారు. మహిళలంటే కేంద్రానికి ఓటేసే యంత్రాలతో సమానమని వ్యాఖ్యానించారు ఆకర్షక పథకాలతో మభ్య పెట్టి మోసం చేయడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పరిపాటి అని ఆరోపించారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌లో మూడు హామీలు మహిళలకు ఇచ్చి నయవంచన చేశారని మండిపడ్డారు.మహాశక్తి కింద 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు 1500 ఇస్తామని చెప్పి.. రాష్ట్రంలో 1.80 లక్షల మంది మహిళలను మోసం చేశారని చంద్రబాబుపై షర్మిల మండిపడ్డారు. తల్లికి వందనం కింద 20 లక్షల మంది తల్లులకు టోకరా పెట్టారని అన్నారు. ఇంటికి మూడు సిలిండర్లని చెప్పి ఒక్కటే ఇచ్చారని.. ఇవాళ గ్యాస్ ధరలు మళ్లీ పెంచి వంటింటిపై భారం మోపారని మండిపడ్డారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వంటగ్యాస్ ధరలు పెరిగితే ఆ భారమంతా ప్రభుత్వమే మోసేదని గుర్తుచేశారు.3 నుంచి 10 లక్షలకు వడ్డీ లేని రుణాలని హామీ ఇచ్చి 1.18 లక్షల మంది డ్వాక్రా మహిళలను మోసం చేశారని మండిపడ్డారు. అంగన్ వాడీలకు, ఆశా వర్కర్లకు హామీలిచ్చి అర్ధరాత్రి అరెస్టులు చేయించి దారుణంగా అవమానించారని అన్నారు. రెండేళ్ల పాలనలో కుటుంబాలపై 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం వేసి మహిళలను ఉద్ధరించడానికి చెప్పుకోవడానికి కూటమి ప్రభుత్వం సిగ్గుపడాలన్నారు.



## ఏపీలో భానుడి భగభగలు.. మార్చిలోనే ఇలా అయితే.. ఏప్రిల్, మేలో ఎలా?




**అమరావతి, మార్చి 8:** తెలుగు రాష్ట్రాలలో మార్చి నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెల మొదటి వారంలోనే భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం నుంచే ఎండ తాకిడి మొదలైపోతోంది. మధ్యాహ్నానికి సూర్య ప్రతాపం మరింత పెరుగుతోంది. అధిక ఉష్ణోగ్రతలకు తోడు ఉక్కబోతతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం పది గంటలు దాటితే ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం రోజు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నంద్యాలలో అత్యధికంగా 41.59 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పార్వతీపురం మన్యంలో 41 డిగ్రీలు, తిరుపతిలో 40 డిగ్రీ, కర్నూలులో 39.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. మార్చి నెలలోనే ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటితే ఏప్రిల్, మే నెలల్లో పరిస్థితి ఏంటనే ఆందోళన వ్యక్తమవుతోంది.మరోవైపు అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు పలు సూచనలు చేసింది. ఏప్రిల్, మే నెలల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని, అలాగే వేడిగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్చి నుంచే ఎండలు పెరుగుతాయని.. వడగాలుల ప్రభావం కూడా అధికంగా ఉంటుందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. మార్చిలో శ్రీకాకుళం, మార్కాపురం, నంద్యాల, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, అన్నమయ్య ,శ్రీసత్యసాయి, కడప జిల్లాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. గుంటూరు, కృష్ణా, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. మార్చి, మే నెల మధ్యలో ఎన్టీఆర్ జిల్లా, కృష్ణా, గుంటూరు, శ్రీకాకుళం, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు తప్ప.. మిగతా చోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు.

## విదేశాల్లో వైద్య విద్య చదివినవారికి శుభవార్త.. శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాల జారీ

**అమరావతి, మార్చి 8:** విదేశాల్లో వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు వినిపించింది. విదేశాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసి మనదేశానికి తిరిగి వచ్చిన విద్యార్థులు.. రిజిస్ట్రేషన్ పత్రాలకు సంబంధించి సమస్య ఎదుర్కొంటున్నారు. శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయకపోవటంతో ఇబ్బందులు పడుతూ వచ్చారు. అయితే వారి సమస్యను ఏపీ ప్రభుత్వం తాజాగా పరిష్కరించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ కారణంగా విదేశాల్లో వైద్య విద్య అభ్యసించిన విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 70 మంది విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించనున్నారు. ఇందుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సిద్ధమైంది. ఇప్పటికే నలుగురు విద్యార్థులకు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు.ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా ఇప్పటికే ఏపీ ప్రభుత్వం విదేశాల్లో వైద్య విద్య చదివిన విద్యార్థులకు తీపికబురు వినిపించింది. విదేశాల్లో వైద్య విద్య చదివిన వారికి శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయనుంది. ఇప్పటికే నలుగురికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా శాశ్వత రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు అందించారు. మిగిలిన వారికి రేపటి నుంచి (మార్చి 9) శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించనున్నారు. మన రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో 66 మంది వైద్య విద్య పూర్తి చేసిన విద్యార్థులకు ఈ సర్టిఫికేట్లు అందించనున్నారు.నలుగురికి శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. మిగిలిన 66 మంది విద్యార్థులకు సోమవారం ( మార్చి 9 ) నుంచి శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు అందించనున్నారు. ఈ విషయాన్ని ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు వెల్లడించారు. మరోవైపు శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాల జారీ విషయంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ ఓ నిబంధన విధించింది. ఉక్రెయిన్, చైనా, ఫిలిప్పీన్స్, కజకిస్తాన్ వంటి ఏడు దేశాల్లో ఎంబీబీఎస్ చదివి.. ఏపీలో ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన వారికి మాత్రమే శాశ్వత రిజిస్ట్రేషన్ పత్రాలు జారీ చేయనున్నారు. ఈ విషయాన్ని ఏపీ మెడికల్ కౌన్సిల్ స్పష్టం చేసింది.మరోవైపు విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న భారతీయ విద్యార్థులకు జాతీయ వైద్య కమిషన్ కీలక సూచన చేసింది. కరోనా, ఇతర కారణాలతో ఆన్‌లైన్ క్లాసులకు హాజరైన వారు.. ఆన్‌లైన్ తరగతులకు బదులుగా కాంపెన్సేషన్ తరగతులు పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు జాతీయ వైద్య కమిషన్ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల మెడికల్ కౌన్సిళ్లకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.విదేశాల్లో ఎంబీబీఎస్ చదివిన విద్యార్థులు మనదేశంలో పనిచేయాలంటే.. తప్పనిసరిగా ఈ నిబంధన అనుసరించాలని స్పష్టం చేసింది. ఎంబీబీఎస్ వంటి వైద్యవిద్యలో ప్రాక్టికల్ పరిజ్ఞానం చాలా అవసరమని.. ఆన్‌లైన్ క్లాసుల మూలంగా ఈ లోటు ఏర్పడిందని జాతీయ వైద్య కమిషన్ అభిప్రాయపడింది. ఈ లోటును భర్తీ చేసేందుకు ఫిజికల్ క్లినికల్ ట్రైనింగ్ అవసరమంటూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.




## వాట్సాప్ గ్రూప్‌లో బాలుడి మృతదేహం ఫొటో



**అనకాపల్లి, మార్చి 08:** జిల్లాలోని ఎలమంచిలి మండలం ఏటికొప్పాకలో వరాహ నది కొండ ప్రాంతంలో బాలుడి మృతదేహాన్ని పోలీసులు ఆదివారం కనుగొన్నారు. ఈ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని అనంతరం పోస్ట్‌మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలుడి మృతిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మృతదేహాన్ని నీటితో శుభ్రం చేసినట్లు పోలీసులు గుర్తించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో పోలీసులు తనిఖీలు చేపట్టారు. మరణించిన బాలుడికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి అతడి బంధువులకు సమాచారం అందించారు.మరోవైపు ఆదివారం ఉదయం సదరు బాలుడి రక్తంతో ఉన్న మృతదేహాన్ని ఫోటో తీసి ఏటికొప్పాక వాట్సాప్ గ్రూప్‌లో ఒక వ్యక్తి పోస్ట్ చేశాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. దాంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. బాలుడి మృతదేహం ఉన్న ప్రాంతానికి పోలీసులు చేరుకున్నారు. కానీ అక్కడ మృతదేహం లభ్యం కాలేదు.దీంతో ఆ ప్రాంతంలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆ ప్రాంతానికి కొద్ది దూరంలో మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అయితే మృతదేహంపై ఎక్కడా రక్తం లేకుండా నీటితో శుభ్రం చేసినట్లుగా ఉంది.

మెదక్ టుడే
MEDAK TODAY
సోమవారం, 09 మార్చి 2026


# శాలువాలను గ్లోబల్ ఫ్యాషన్‌గా మార్చిన మృదుల దేశవిదేశాల్లో ఫుల్ డిమాండ్- 1000 మందికి ఉపాధి

**దిల్లీ :** వ్యాపారమైనా, ఉద్యోగమైనా పరిస్థితులు, ట్రెండ్‌కు తగ్గట్లు మారాల్సిందే. అప్పుడే ఆయా రంగాల్లో రాణించగలం. అచ్చం అదే విషయాన్ని రుజువు చేశారు పంజాబ్‌లోని లూధియానాకు చెందిన మృదుల జైన్. శాలువాలు, స్కార్ఫ్‌లు, ఫ్యాషన్ దుస్తుల వ్యాపారంలో రాణిస్తున్నారు. అలాగే ఈ బిజినెస్ ద్వారా మరో 1000 మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మృదుల జైన్ కంపెనీలో తయారైన దుస్తులకు దేశవిదేశాల్లో ఫుల్ డిమాండ్ ఉంది. 40 ఏళ్ల క్రితం వ్యాపారం ప్రారంభంలూధియానాలో మృదుల జైన్ జన్మించారు. గ్రాడ్యుయేషన్ పూర్తిన చేసిన తర్వాత ఆమెకు వివాహమైంది. అయితే జీవితంలో ఏదైనా సాధించాలని కోరిక మృదులలో తగ్గలేదు. పెళ్లి తర్వాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత వ్యాపార రంగంలోకి దిగేందుకు ఉన్న అవకాశాలను అన్వేషించారు. తన భర్త సహాయంతో 1986లో 'షింగోరా' బ్రాండ్ పేరిట దుస్తుల కంపెనీని ప్రారంభించారు. అయితే అప్పట్లో శాలువాలను ఫ్యాషన్ దుస్తులకు భావించేవారు కాదు. శీతాకాలంలో వాటిని ఎక్కువగా వాడేవారు. కానీ ఈ వ్యాపారంలో ట్రెండ్, పరిస్థితులకు తగ్గట్టు మారి మృదుల జైన్ అదరగొడుతున్నారు. తన వ్యాపార సామ్రాజ్య విస్తరణ గురించి మృదుల జైన్ ఈటీవీ భారత్‌కు వివరించారు. "నేను షింగోరాను 1986లో ప్రారంభించాను. అప్పట్లో శాలువాలను శీతాకాలంలోనే వాడేవారు. ఆ సమయంలోనే ఎనిమిది చేనేత యంత్రాలతో వ్యాపారం ప్రారంభించాం. శాలువాలు మహిళల అందాన్ని మరింత పెంచాలని నేను భావించాను. నేను వ్యాపార ప్రారంభంలో ఆర్డర్ల కోసం దిల్లీ వెళ్లేదాన్ని. నా మొదటి పెద్ద ఆర్డర్ రూ. 10 లక్షల



విలువైనది. అది బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి మాకు పనికొచ్చింది. అలాగే మాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. " అని మృదుల జైన్ పేర్కొన్నారు.కెరీర్ ప్రారంభంలో శాలువాలే ఉత్పత్తివ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలో సంప్రదాయ శాలువాల ఉత్పత్తిపై దృష్టి పెట్టారు మృదుల జైన్. ఆ తర్వాత కాలక్రమంలో దుప్పట్లు, స్కార్ఫ్‌లు, సూట్ సెట్‌లు, కశ్మీరీ శాలువాలను కూడా తయారు చేశారు. శీతాకాలంలో మాత్రమే వాడే శాలువాలను ఫ్యాషన్ ప్రొడక్ట్‌గా మార్చేశారు. వ్యాపార సామ్రాజ్యంలో రాణించినందుకు మహిళా ఉద్యోగ రత్న అవార్డు (1993), ఉమెన్ ఎంట్రప్యూనర్ ఆఫ్ ది ఇయర్ (1994), గ్లోబల్ అచీవర్స్ ఫోరం అందించిన ప్రైడ్ ఆఫ్ లూధియానా అవార్డు (2017) సహా పలు అవార్డులను మృదుల సొంతం చేసుకున్నారు.దేశవ్యాప్తంగా 100 షోరూమ్స్‌ప్రస్తుతం షింగోరా కంపెనీ నికర విలువ రూ. 100 కోట్లు దాటింది. ఈ బ్రాండ్ దేశవ్యా ప్తంగా 100కి పైగా షోరూమ్‌లను నిర్వహిస్తోంది. ఈ కంపెనీలో తయారయ్యే ఉత్పత్తులలో దాదాపు 90 శాతం ఎగుమతి అవుతాయి. అమెరికా, యూకే, కెనడా, స్విట్జర్లాండ్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలి యా వంటి దేశాలకు ఎగుమతి అవుతాయి. అలాగే ఈ కంపెనీ వల్ల 1000మంది ఉపాధి పొందు తున్నారు. కంపెనీలో పనిచేసే కార్మికులకు మంచి సౌకర్యాలు కల్పిస్తామని మృదుల జైన్ తెలిపారు. మహిళా ఉద్యోగులు వారు ఇంటి నుంచి కార్యాల యానికి, అలాగే ఆఫీసు నుంచి ఇంటికి సురక్షి తంగా చేరుకునేందుకు రవాణా సౌకర్యం కల్పిం చామని స్పష్టం చేశారు. వ్యాపారం ప్రారంభించిన తొలినాళ్లలో సవాళ్లను ఎదుర్కొన్నామని పేర్కొన్నారు."పాలసీలు, బ్యాంకింగ్ విధానాల వల్ల వ్యాపార ప్రారంభంలో ఇబ్బందులు పడ్డాం. ప్రారంభ రోజుల్లో నేనే ఉత్పత్తులను రూపొందించాను. క్రమంగా నిపుణులను నియమించుకున్నాం. ఇప్పుడు నా కోడలు సైతం వ్యాపారంలో పాలుపంచుకుంటోంది. ప్రతి మహిళకు తన జీవితం గురించి నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ఉండాలి. కుటుంబ బాధ్యతల కారణంగా మహిళలు తాము ఏదైనా సాధించాలనే కోరికను అణుచుకుంటారు. అయితే మహిళలకు సమాజం మద్దతు ఇవ్వాలి. ఎందుకంటే ఒక మహిళ అభివృద్ధి చెందితే, ఆమె తన మొత్తం కుటుంబాన్ని ముందుకు అభివృద్ధిపథంలోకి తీసుకెళ్తుంది" అని మృదుల జైన్ స్పష్టం

## ఇరాన్‌కు ప్రత్యేక దళాలను పంపే యోచనలో యూఎస్.. అంతర్జాతీయ మీడియాలో కథనాలు



**ఇరాన్:** ఇరాన్‌లో ప్రత్యేక దళాలను దించే యోచనలో అమెరికా, ఇజ్రాయెల్‌లు ఉన్నట్టు అంత ర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అక్కడి శుద్ధి చేసిన యురేనియమ్ నిల్వలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రత్యేక దళాలను వినియోగించడంపై ఇరు దేశాలు చర్చిస్తున్నట్టు సమాచారం. అయితే, యుద్ధం తదుపరి దశల్లో ఇలాంటి ఆపరేషన్ చేపట్టే అవకాశం ఉందని సమాచారం.మీడియా కథనాల ప్రకారం, ప్రత్యేక దళాల సాయంతో ఇరాన్‌లోని దాదాపు 650 కేజీల శుద్ధి చేసిన యూరేనియం నిల్వలను బయటకు తరలించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. లేదా ప్రత్యేక దళాలతో పాటు కొందరు నిపుణులను పంపించి యూరేనియంను పలు ప్రక్రియల ద్వారా అణ్వాయుధ తయారీకి పనికిరాకుండా చేసే అంశాన్ని కూడా అమెరికా, ఇజ్రాయెల్‌లు పరిశీలిస్తున్నాయట. ఇందుకోసం అమెరికా సైన్యానికి చెందిన ప్రత్యేక దళం డెల్టా ఫోర్స్‌ను రంగంలోకి దింపే అవకాశం ఉందని తెలుస్తోంది.ఇక మధ్య ప్రాచ్యంలో పరిస్థితులు అంతకంతకూ ఉద్రిక్తంగా మారుతున్నాయి. పశ్చిమాసియాలోని పలు ప్రాంతాల్లోగల అమెరికా సైనిక స్థావరాలను ఇరాన్ టార్గెట్ చేస్తోంది. ఇజ్రాయెల్‌పైనా మిసైల్స్, డ్రోన్స్‌తో దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో అమెరికా యుద్ధ శాఖ మంత్రి పీటర్ హెగ్సెత్ ఇరాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. అమెరికన్లను హత్య చేసే వారిని వేటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించారు. భూమ్మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టబోమని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తమకు ఎలాంటి సంకోచాలు ఉండవని కూడా అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను యూఎస్ సెంట్రల్ కమాండ్ ఎక్స్ వేదికగా షేర్ చేసింది.ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా శనివారం ఇలాంటి హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ నాయకత్వాన్ని విజయవంతంగా తుడిచిపెట్టేశామని అన్నారు. ప్రపంచం నుంచి ఒక ప్రమాదకరమైన క్యాన్సర్‌ను తొలగించామని వ్యాఖ్యానిరచారు. మిలిటరీ చర్యల పురోగతిపై కూడా ట్రంప్ సంతృప్తి వ్యక్తం చేశారు. యుద్ధంలో గెలుస్తున్నామని అన్నారు. మరికొంత కాలం ఈ పోరు సాగుతుందని చెప్పారు.


## బహ్రెయిన్‌పై ఇరాన్ దాడి.. 21 మంది అమెరికా సైనికులు మృతి



**టెహ్రాన్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్‌పై విరుచుకుపడుతుంటే, ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు కొనసాగిస్తోంది. ఇరాన్ తాజాగా బహ్రెయిన్ రాజధాని మేనామలోని జుఫైర్ జిల్లాలోని అమెరికా నావికాదళానికి చెందిన 5వ ఫ్లీట్ ప్రధానకార్యాలయంపై క్షిపణులు, డ్రోన్‌లతో విరుచుకుపడింది. ఈ దాడిలో 21 మంది అమెరికా సైనికులు మృతి చెందినట్టు 'టెహ్రాన్ టైమ్స్' తెలిపింది. దాడి అనంతరం పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడినట్టు తెలిపింది. ఉపగ్రహ ఛాయాచిత్రాలు ఈ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాయి.'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో యుఎస్-ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులకు ప్రతిగా ఇరాన్ ఈ ప్రతిదాడులు సాగిస్తోంది. మార్చి 6న హిందూ మహాసముద్రంలో ఇరాన్ యుద్ధనౌకపై అమెరికా సబ్‌మెరైన్ దాడి చేయడంతో 87 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఉద్రిక్తతలు ఒక్కసారిగా పెరిగాయి.

## 'ముగ్గురు మహిళలు బాస్‌లుగా ఉన్న కుటుంబంలో పెరిగా' విద్యార్థులతో రాహుల్ గాంధీ

**కేరళ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళ విద్యార్థులతో ముచ్చటించిన ఓ వీడియోను ఆదివారం తన యూట్యూబ్ ఛానల్?లో పోస్టు చేశారు. అందులో రాహుల్ గాంధీ విద్యార్థులతో మాట్లాడుతూ, 'ముగ్గురు మహిళలు బాస్?లుగా ఉన్న కుటుంబంలో తాను పెరిగానని' అన్నారు. సాధారణంగా పురుషుల కంటే మహిళే తెలివైన వారని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని రోజుల క్రితం కేరళ కేరళలో లంచ్ ఇంటరాక్షన్ సమయంలో కొంత మంది విద్యార్థినులను కలిశానని, వారితో చాలా ఆసక్తికర సంభాషణ జరిగిందని పేర్కొన్నారు.'ప్రతి విద్యార్థిని కలలు, ఉత్సుకత, ఆత్మ విశ్వాసం నన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహిళలు తమ సామర్థ్యాన్ని గుర్తించి, ఓపెన్ మైండ్?తో ముందుకు సాగినప్పుడు, వారు అసాధారణ మార్పులను తీసుకురాగలరని ఇటువంటి సంభాషణలు మనకు గుర్తు చేస్తాయి' అని రాహుల్ అన్నారు. "ప్రతి మహిళ ఒక విశిష్టమైనది. వారికున్న సున్నితత్వం, అవగాహన, మేధస్సు (ఎమోషనల్ ఇంటెలిజెన్స్?) సమాజానికి తగిన సమతుల్యతను, దిశానిర్దేశాన్ని అందిస్తాయి. మహిళలు తమదైన మార్గాల్లో చాలా ఓర్పుతో, దీర్ఘకాలిక దృక్పథంతో అధికారాన్ని కలిగి ఉంటారు. కాబట్టి వాళ్లు సమాజం విధించే పరిమితులకు లోబడకుండా, తమ గుర్తింపు, వ్యక్తిత్వం, ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకు సాగేందుకు అవసరమైన ప్రతి హక్కును కలిగి ఉంటారు" అని ఆయన ఎక్స్?లో మరో పోస్టు పెట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ అగ్ర



నేత మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. "మీ బలం, ధైర్యం, కలలు సమాజాన్ని సానుకూల భవిష్యత్తు వైపునకు నడిపించాలి" అని ఆకాంక్షించారు.ఎంతో స్ఫూర్తినిచ్చింది! కేరళలోని యువ విద్యార్థులతో ముచ్చటించడం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని రాహుల్ పేర్కొన్నారు. "వారి ఆత్మవిశ్వాసం, తమ కలలపై ఉన్న నమ్మకం, మహిళలే మార్పునకు అంతిమ శక్తి అని నిరూపిస్తున్నాయి" అని అన్నారు. ఆ వీడియోలో రాహుల్ గాంధీ విద్యార్థినులతో సరదాగా ముచ్చటిస్తూ కనిపించారు."నేను మహిళలే బాస్‌లుగా ఉన్న కుటుంబంలో పెరిగాను. మా కుటుంబానికి మా నాన్నమ్మ ఇందిరా గాంధీ బాస్?. ఈ టేబుల్ వద్ద ఉన్నట్లే, మా కుటుంబంలో కూడా ఎప్పుడూ మహిళలే ఎక్కువగా ఉండేవారు. చాలా వరకు పురుషుల కంటే మహిళలే బాగా తెలివైనవారు. పురుషులకు తొందరపాటు ఉంటుంది. పనికిరాని విషయాల్లో గుడ్డిగా వ్యవహరిస్తుంటారు. కానీ మహిళలు దీర్ఘకాలిక దృక్పథంతో ఆలోచిస్తారు. వారు నేరుగా అధికారాన్ని ప్రదర్శించకుండా, పరోక్ష పద్ధతుల్లో అధికారాన్ని ఉపయోగిస్తారు. అది చాలా ప్రభావవంతంగా ఉంటుంది."- రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతమీరు ఎదగడానికే జన్మించారు!మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా లింగ సమానత్వంపై తనదైన రీతిలో స్పందించారు. 'బీఆర్? అంబేద్కర్ చెప్పినట్లు మహిళలు బాధపడడానికి కాదు, ఎదగడానికి జన్మించారు' అని ఎక్స్? వేదికగా పేర్కొన్నారు."మహిళలు కేవలం అభివృద్ధిలో భాగస్వాములు మాత్రమే కాదు. వారు అభివృద్ధి చోదక శక్తులు. తమ విజ్ఞత, కరుణ, పట్టుదలతో సమాజాలను మరింత బలోపేతం చేస్తారు. బలమైన దేశాలను నిర్మిస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా మహిళల ధైర్యం, నాయకత్వం, సహకారాన్ని మేము కొనియాడుతున్నాం. సమానత్వం అనేది కేవలం ఆకాం క్షగా కాకుండా, ప్రతి మహిళకు జీవన వాస్తవంగా మారినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది."- మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడుప్రియాంక గాంధీ విషెస్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ కూడా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. "ఈ మహిళా దినోత్సవం సందర్భంగా, ప్రతి మహిళ తన శక్తిని, హక్కులను, భవిష్యత్తును తీర్చిదిద్దుకోలిగే తన సామర్థ్యాన్ని గుర్తించాలి. మీ ఉనికి, మీ స్వరం, మీ కలలు ముఖ్యం" అని ఎక్స్?లో తన సందేశాన్ని ఇచ్చారు.

## బ్లూ బుక్' నిబంధనలు పాటించలేదు- వివరణ ఇవ్వండి'- బంగాల్ సర్కార్‌కు కేంద్రం లేఖ

**బంగాల్ :** బంగాల్‌లో రాష్ట్రపతి పర్యటన సందర్భంగా జరిగిన ప్రోటోకాల్ లోపాలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో లోపాలను కేంద్రం సీరియస్‌గా తీసుకుంది. ఏర్పాట్లపై వివాదం నెలకొనడంతో కేంద్ర ప్రభుత్వం బంగాల్ ప్రభుత్వాన్ని వివరణ కోరింది. ఈ మేరకు ఆదివారం సాయంత్రం 5 గంటలలోగా సమాధానం ఇవ్వాలని కేంద్ర హోం శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది.బంగాల్ ముఖ్య కార్యదర్శికి కేంద్ర హోంశాఖ కార్యదర్శి రాసిన లేఖలో రాష్ట్రపతి ముర్ము పర్య టన సమయంలో భద్రత, ప్రోటోకాల్, వేదిక ఏర్పాట్లు, మార్గ ఏర్పాట్లలో జరిగిన ఉల్లంఘనలపై పూర్తి వివరణ కోరారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, వారి కుటుంబ సభ్యుల భద్రతకు సంబంధించిన నియమాలు వివరించే గోప్య పత్రం అయిన బ్లూ బుక్ నిబంధనలు పాటించలేదని కేంద్రం అభిప్రాయపడింది.రాష్ట్రపతి అసంతృప్తిసిలిగుడి సమీపంలోని బాగ్‌డోగ్రా విమానాశ్రయం వద్ద శనివారం జరిగిన గిరిజన సమాజ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ము పాల్గొన్నారు. అయితే ఆ కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో ప్రజలు హాజరుకావడం, ఏర్పాట్లు సరిగా లేకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా కార్యక్రమం వేదికను ముందుగా నిర్ణయించిన బిధన్నగర్ నుంచి గోషాయిపుర్ ప్రాంతానికి మార్చడం సరైన నిర్ణయం కాదని ప్రశ్నించారు. "కార్యక్రమం బిధన్నగర్‌లో జరిగి ఉంటే మరింత మంది పాల్గొనేవారు. అక్కడ విస్తారమైన స్థలం ఉంది. కానీ ఎందుకు అక్కడ అనుమతి ఇవ్వలేదో నాకు తెలియదు. ఇక్కడికి ప్రజలు రావడం కష్టంగా ఉంది" అని ఆమె వ్యాఖ్యానించారు. అలాగే




తన పర్యటన సమయంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, రాష్ట్ర మంత్రులు ఎవరూ హాజరు కాకపోవడాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. "మమతా బెనర్జీ నా చిన్న చెల్లెల్లాంటివారు. నేను కూడా బంగాల్ కూతురినే. ఆమె ఎందుకు రాలేదో తెలియదు. కానీ అది పెద్ద విషయం కాదు. మీ అందరూ సంతోషంగా ఉండాలి" అని రాష్ట్రపతి అన్నారు.ప్రోటోకాల్ ఉల్లంఘనలపై ప్రశ్నలు కేంద్రానికి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రపతి బంగాల్?కు చేరుకున్న సమయంలో ముఖ్యమంత్రి, ముఖ్య కార్యదర్శి, డీజీపీ వంటి ఉన్నతాధికారులు విమానాశ్రయంలో లేరు. ఇది బ్లూ బుక్ ప్రోటోకాల్‌కు విరుద్ధమని కేంద్రం పేర్కొంది. విమానాశ్రయంలో రాష్ట్ర పతిని స్వాగతించడానికి కేవలం సిలిగుడి మేయర్ గౌతమ్ దేవ్ మాత్రమే హాజరయ్యారని అధికారులు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రపతి కోసం ఏర్పాటు చేసిన వాష్‌రూమ్‌లో నీరు లేకపోవడం కూడా ప్రోటోకాల్ లోపంగా పేర్కొంటూ వివరణ కోరారు. రాష్ట్రపతి ప్రయాణించిన మార్గంలో చెత్త కనిపించిందని కూడా కేంద్రం గమనించింది. ఈ ఘటనకు సంబంధించి డార్జిలింగ్ జిల్లా కలెక్టర్, సిలిగురి పోలీస్ కమిషనర్, అదనపు జిల్లా కలెక్టర్?పై ఏ చర్యలు తీసుకున్నారో వివరించాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.రాజకీయ ప్రతిస్పందనలుఈ ఘటన రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ స్పందిస్తూ కేంద్రాన్ని విమర్శించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ఆయన చేసిన పోస్టులో బంగాల్‌పై మొత్తం వ్యవస్థ ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యానించారు. "రాష్ట్ర ప్రజలు ఒకవైపు, బీజేపీ, ఈసీఐ, ఈడీ, ఐటీ, సీబీఐ, ఎన్ఐఏ, గవర్నర్, కేంద్ర మంత్రులు, ప్రధానమంత్రి, ఇతర సంస్థలు మరో వైపు నిలిచాయి. ఇలాంటి పరిస్థితుల్లో కూడా బంగాల్? మరింత బలంగా నిలబడుతుంది" అని ఆయన పేర్కొన్నారు.మాయావతి స్పందనఈ ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి మాయావతి కూడా స్పందించారు. రాష్ట్రపతి పదవికి గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు. రాజ్యాంగంలోని ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రపతి పదవిని గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "రాష్ట్రపతి పదవికి సంబంధించిన ప్రోటోకాల్‌ను ప్రతి ఒక్కరూ పాటించాలి. ఈ పదవిని రాజకీయంగా ఉపయోగించడం సరికాదు" అని ఆమె సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. రాష్ట్రపతి ముర్ము మహిళ మాత్రమే కాకుండా గిరిజన సమాజానికి చెందిన కావడం కూడా గమనించాల్సిన విషయం అని చెప్పారు.

## అతడెవరో కూడా తెలియదు, ఆ హెచ్చరికలను లెక్కచేయను



**అమెరికా :** ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజానీ తాజాగా ఇచ్చిన వార్నింగ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అలీ ఎవరో కూడా తనకు తెలియదని అన్నారు. ఆ హెచ్చరికలను పట్టించుకోనని స్పష్టం చేశారు. ఒక టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు. సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి కారణమైన ట్రంప్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని అలీ లారిజానీ హెచ్చరించిన విషయం తెలిసిందే. 'అతను మాట్లాడేదేంటో నాకు అర్థం కావట్లేదు. అసలు అతను ఎవరు? అతని వార్నింగ్స్‌ను నేను లెక్క చేయను' అని అన్నారు. బేషరతుగా ఇరాన్ లొంగిపోయే వరకూ దాడులు కొనసాగుతాయని మరోసారి స్పష్టం చేశారు.ఇరాన్ జాతీయ భద్రతా మండలి నేత అలీ లారిజానీ గతంలో ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్‌లో కూడా పనిచేశారు. ఇటీవల ఆయన ట్రంప్‌నకు ఎక్స్ వేదికగా హెచ్చరికలు చేశారు. 'ట్రంప్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన చేసిన పనికి మూల్యం చెల్లించుకోక తప్పదు. మా లీడర్ మృతికి ఆయనే కారణం. మా ప్రజల్లో సుమారు 1000 మంది అమెరికా దాడుల్లో నేలకొరిగారు. ఇది సామాన్యమైన విషయం కాదు' అని అన్నారు.అమెరికా, ఇజ్రాయెల్‌లు కలిసి ఇరాన్‌ను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని అలీ లారిజానీ ఆరోపించారు. మౌలికస్థాయిలో ఇరాన్ పతనం కోసం ప్రయత్నిస్తున్నాయని అన్నారు. వెనెజువెలా వలెనే ఇరాన్ విషయం త్వరగా ముగిసిపోతుందని అమెరికా అనుకున్నప్పటికీ అలా జరగలేదని చెప్పారు. పశ్చిమాసియా, ఇరాన్ నేపథ్యం గురించి అమెరికన్లు అర్థం చేసుకోలేకపోయారని అన్నారు. ఇక ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య పరస్పర దాడులు కొనసాగుతున్నాయి. ఇరాన్‌కు మరిన్ని సర్‌ప్రైజ్‌లు ఇవ్వబోతున్నామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహూ తాజాగా హెచ్చరించారు.

## స్కూల్ హాస్టల్‌లో దారుణం నిద్రిస్తున్న విద్యార్థులపై రాడ్డు, కత్తితో దాడి.

**కర్ణాటక :** కర్ణాటక లో దారుణం చోటుచేసుకుంది. ప్రైవేట్ స్కూలు హాస్టల్‌లో 9వ తరగతి విద్యార్థి ఘాతుకానికి ఒడిగట్టాడు. నిద్రిస్తున్న విద్యార్థులపై రాడ్డు, కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన వార్డెన్‌పై కూడా దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోగా.. ఏడుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. బళ్లారిలోని ఓ ప్రైవేట్ స్కూలు హాస్టల్‌లో నిద్రిస్తున్న విద్యార్థులపై 9వ తరగతి విద్యార్థి రాడ్డు, కత్తితో దాడి చేశాడు.అడ్డు వచ్చిన హాస్టల్ వార్డెన్‌పై కూడా దాడి చేశాడు. దాడి తర్వాత అక్కడినుంచి తప్పించుకుని పారిపోయాడు. ఈ దాడిలో ఓ బాలుడు చనిపోగా.. 7 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని బళ్లారిలోని విమ్స్ ఆస్పత్రికి



తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అన్ని కోణాల్లో కేసును దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ఒక్కడే ఇంత మందిపై ఎలా దాడి చేశాడు? ఎవరైనా అతడికి సాయం చేశారా? అన్న కోణాల్లో విచారణ చేస్తున్నారు.నిందితుడికి మానసిక రోగాలు ఏవైనా ఉన్నాయా? లేక డ్రగ్స్ మత్తులో తోటి విద్యార్థులపై ఇలా దాడి చేశాడా? అన్న కోణాలలో కూడా విచారణ సాగిస్తున్నారు. దాడికి దారి తీసిన కారణాల కోసం అన్వేషిస్తున్నారు. దాడిలో మృతి చెందిన బాలుడిని కర్నూలుకు చెందిన విద్యార్థిగా గుర్తించారు. బాలుడి తల్లిదండ్రులు స్కూలు యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వారి నిర్లక్ష్యం కారణంగానే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని ఆరోపిస్తున్నారు. నిందితుడికి కత్తి ఎక్కడినుంచి వచ్చిందని ప్రశ్నిస్తున్నారు.

## ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్న అసెంబ్లీ.



**ఇజ్రాయెల్:** అమెరికా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలి ఖమేనీ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయన మరణించినప్పటి నుంచి కొత్త నేతను ఎన్నుకునేందుకు అక్కడి ప్రభుత్వంలోని అగ్ర నేతలు ప్రయత్నిస్తున్నారు. అయితే, తాజాగా ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఎన్నిక కోసం ఇరాన్‌లోని అతిపెద్ద పాలక వ్యవస్థ అయిన అసెంబ్లీ సమావేశమైంది. మత గురువులు ఈ అసెంబ్లీలో నిపుణులుగా ఉంటారు.మొత్తం 88 మందికి సభ్యత్వం ఉంటుంది. వీరంతా కలిసి ఆదివారం ఇరాన్ సుప్రీం లీడర్‌ను ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. కానీ, దీనిపై అధికారిక ప్రకటన రావడానికి ఇంకా సమయం పట్టవచ్చు. కారణం.. కొన్ని నిబంధనలే. అన్ని నిబంధనలు, మార్గదర్శకాల్ని అనుసరించి మాత్రమే కొత్త సుప్రీం లీడర్ పేరును ప్రకటించాల్సి ఉంటుంది. ఇందుకోసం 88 మంది సభ్యులు వ్యక్తిగతంగా అసెంబ్లీకి రావాలి.భద్రతా కారణాల రీత్యా అందరూ ఒకేచోటుకు రావడం వీలుకాదని, దీనివల్ల శత్రువులకు అవకాశం ఇచ్చినట్లవుతుందని కొందరి వాదన. ఈ విషయంలో వారిలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందుకోసం కొత్త నేతను ఎన్నుకున్నప్పటికీ పేరును మాత్రం అధికారికంగా ప్రకటించడం లేదు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..